

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 01-02-2023 సంపుటి : 04 సంచిక : 139 పేజీలు : 4 వెల : రూ 3-00

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

## 8న ఏపీ కేబినెట్



విజయవాడ, జనవరి 31, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి ఎనిమిదో తేదీన ఉదయం పదకొండు గంటలకు జరగనుంది. ఈ మేరకు అన్ని శాఖలు ప్రతిపాదనలు పంపాలని సీఎస్ సర్క్యులర్ జారీ చేశారు. ఫిబ్రవరిలో మంత్రివర్గ సమావేశంలో అత్యంత కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాలను ఎప్పుడు నిర్వహించాలన్న దానిపై క్లారిటీకి వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ బడ్జెట్‌లో ఏపీకి ఏమి వస్తాయన్నదానిపై స్పష్టత వస్తుంది. దాంతో వచ్చే ఏడాది బడ్జెట్ ఎలా ఉండాలని.. వచ్చే ఎన్నికలకు ముందు పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టే బడ్జెట్ ఇదే కావడంతో కావడంతో ఎలాంటి ప్రజాకర్షక పథకాలు రూపొందించాలన్న దానిపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. మార్చిలో అసెంబ్లీ సమావేశాలు మాత్రమే కాకుండా రెండు కీలక సమావేశాలను ప్రభుత్వం నిర్వహించబోతోంది. అందులో ఒకటి ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కాగా.. మరొకటి జీ20 సన్నాహక సదస్సు. ఈ రెండు విశాఖపట్నంలోనే జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లపైనా కేబినెట్ సమావేశంలో సమీక్షించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏపీ గ్లోబల్ పార్టనర్ షిప్ సమ్మిట్ ను భారీగా విజయవంతం చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్, యాపిల్ సీఈవో టిమ్ కుక్‌లకు ఆహ్వానం పంపామని ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటి పెద్ద స్థాయి వ్యాపారవేత్తల్ని విశాఖ సమ్మిట్ కు ఆహ్వానించగలిగితే.. పెట్టుబడులు వెల్లువలా వస్తాయని నమ్ముతున్నారు. ఈ దిశగా కే?బినెట్ సమ్మిట్ నిర్వహణపై కీలక చర్చలు నిర్వహించే అవకాశం ఉంది. సీఎం జగన్ ఇటీవల ముందస్తుకు వెళ్తారన్న ప్రచారం కొన్నాళ్లుగా సాగుతోంది. తెలంగాణ ప్రభుత్వం ముందస్తు ఎన్నికల ఆలోచన చేస్తే ఆ ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఒక వేళ తెలంగాణ సర్కార్ ముందస్తుకు వెళ్లకపోయినా నవంబర్ లేదా డిసెంబర్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ సమయంలోనే ఏపీకి కూడా ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అధికార పార్టీ అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ మద్దతు కోసం జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని ఢిల్లీలోనూ విస్తృత ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా వైఎస్ఆర్‌సీపీ మాత్రం ముందస్తు ఎన్నికల ముచ్చటే లేదని చెబతోంది. ఈ అంశంపై ఏమైనా అప్ డేట్ ఉంటే.. సీఎం జగన్ మంత్రులకు .. ఓ హింట్ అయినా ఇస్తారని భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. ఫిబ్రవరి, మార్చినెలలకు సంబంధించి అప్పుల పరిమితి కూడా ముగిసిపోయింది. కార్పొరేషన్లకు సంబంధించి మరిన్ని రుణాలకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. కార్పొరేషన్ల రుణాలతోరెండు నెలల ఆర్థిక సమస్యలు గట్టెక్కితే... ఏప్రిల్ నుంచి కొత్త రుణాలకు కేంద్రం అనుమతి ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఆర్థిక సమస్యలపైనా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.

## విశాఖే మా రాజధాని.. నేనూ అక్కడికి షిఫ్ట్ అవుతాను: సీఎం జగన్



ఢిల్లీ: ఏపీ కాబోయే పాలనా రాజధాని విశాఖపట్నం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ సన్నాహక సదస్సులో..ఢిల్లీలో మంగళవారం ఆయన పలు కంపెనీల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'మా రాజధాని విశాఖే' అని ప్రకటించారు.రాబోయే రోజుల్లో మా రాజధానిగా మారనున్న విశాఖపట్నంకు.. మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. రాబోయే నెలల్లో నేనూ విశాఖపట్నంకు మారబోతున్నాను అని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మార్చి 3, 4వ తేదీల్లో విశాఖపట్నం వేదికగా గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ జరగనుందని ఆయన తెలియజేశారు. తన పిలుపును ఆహ్వానంగా భావించి అక్కడికి రావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తూనే.. అక్కడ జరుగుతున్న వ్యాపారాభివృద్ధిని తోటి ఇన్వెస్టర్లకు తెలియజెప్పాలని సీఎం జగన్ కోరారు.విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా చేస్తామని గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీ వేదికగా పలు మార్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరే నగరానికి లేనంత విశిష్టత, చారిత్రక నేపథ్యం, భౌగోళిక సౌరుప్యం, రవాణా సౌకర్యాలు విశాఖకు ఉన్నాయి. అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన విశాఖపట్నంను రాజధానిగా చేస్తే దాని వల్ల ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రకాలుగా ప్రయోజనం ఉంటుందని ఇప్పటికే ఎంతో మంది చెప్పారు. దేశంలోని అభివృద్ధి చెందిన టాప్ 10 నగరాల్లో ఒకటైన విశాఖ హైఎండ్ ఐటీ హబ్‌గా ఎదిగేందుకు ఆస్కారం చాలా ఉంది.

## సుప్రీంలో నేడు అమరావతి కేసు విచారణ..

### శివరామకృష్ణ కమిటీ సిఫార్సులపై మరో పిటిషన్ దాఖలు



ఢిల్లీ: అమరావతి కేసు నేడు(మంగళవారం) సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. మూడు రాజధానులపై ఏపీ హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో..హైకోర్టు తీర్పును అమలు చేయడం సాధ్యం కాదని ఏపీ ప్రభుత్వం, సుప్రీం ధర్మాసనానికి తెలియజేసింది. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పుపై స్టే విధించాలని కోరుతోంది. ఇప్పటికే మూడు రాజధానుల అంశంపై సుప్రీంలో విచారణ కొనసాగుతుండగా.. మరోవైపు ఏపీ రాజధాని అంశంపై సుప్రీంలో మరో పిటిషన్ దాఖలైంది.శివరామకృష్ణ కమిటీ సిఫార్సులు అమలు చేయాలంటూ మరో పిటిషన్ దాఖలైంది. ఒకే చోట కాకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని శివరామకృష్ణ కమిటీ సూచించిన సంగతి తెలిసిందే.

## ఇండియా బడ్జెట్‌పైనే ప్రపంచ దేశాల దృష్టి: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయి. రాష్ట్రపతి ప్రసంగం నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా.. కేవలం మన దేశం మాత్రమే కాదు.. యావత్ ప్రపంచ దేశాలు కూడా మన బడ్జెట్‌పై దృష్టి పెట్టినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక అంశాలపై విశ్వసనీయమైన సంస్థలు కొన్ని పాజిటివ్ సందేశాలు చేశాయన్నారు. తొలిసారి పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి మహిళా రాష్ట్రపతి ప్రసంగం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి తొలి ప్రసంగం చేయడం మన రాజ్యాంగానికి గర్వకారణ క్షణాలని, ఇది మహిళలకు దక్కుతున్న గౌరవం అని, ఇండియాపైనే ప్రపంచ దృష్టి ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. మన ఆర్థిక మంత్రి కూడా మహిళే అని, రేపు ఆ మంత్రి దేశం ముందు బడ్జెట్‌ను ప్రవేశపెడుతారని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రపంచ పరిణామాల దృష్ట్యా.. ఇండియానే కాదు, యావత్ ప్రపంచ దేశాలు మన బడ్జెట్‌పై దృష్టి పెట్టినట్లు మోదీ తెలిపారు.ఇండియా ఫస్ట్.. సిటిజన్ ఫస్ట్ అన్న ఆలోచనా విధానాన్ని బడ్జెట్ సమావేశాల ద్వారా ముందుకు తీసుకువెళ్లనున్నట్లు మోదీ చెప్పారు. పార్లమెంట్ ముందు విపక్ష నేతలు కూడా తమ అభిప్రాయాలు వెల్లడిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి అస్థిరంగా ఉందని, సాధారణ ప్రజల ఆశయాలు, ఆశలకు తగినట్లు బడ్జెట్ ఉంటుందని, ఆ ఆశయాలకు తీసిపోని విధంగా మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ఉంటుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రబాబుకు ఆ మాట చెప్పే ధైర్యం ఉందా?: మంత్రి వేణు

అమరావతి: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.సోమవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలోని మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు."అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే. రుణ మాఫీపై రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశారు. చంద్రబాబు ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు?. బాబు అబద్ధాలు విని మోసపోయిన ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. చంద్రబాబు ఏనాడు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు" అని మంత్రి దుయ్యబట్టారు."పెత్తందార్ల కోసం చంద్రబాబు, ఎల్లో మీడియా పని చేస్తోంది. లోకేష్ పాదయాత్ర వలన ఎవరికీ ప్రయోజనం లేదు. పవన్, చంద్రబాబు చేసే కుట్ర రాజకీయాలను ప్రజలు గుర్తించారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను ఎంతగా పీడించారో అందరికీ గుర్తుంది. ఈ రోజు అలాంటి పరిస్థితులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే పథకాలు అందుతున్నాయి. లబ్ది పొందిన వారంతా జగన్ వెన్నంటే ఉన్నారు. లోకేష్‌ని సీఎం చేస్తానని చంద్రబాబు చెప్పగలడా?. లేదా పవన్ని చేస్తానని చెప్తారా? ఏదీ చెప్పే ధైర్యం లేని వారు రాష్ట్రంలో రాజకీయాలు చేస్తున్నారని" మంత్రి ఎద్దేవా చేశారు.



## ఫిబ్రవరి 15 విచారణకు రండి

### జగన్ కు ఎన్ ఐఏ కోర్టు ఆదేశం

విజయవాడ, జనవరి 31,ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సీఎం జగన్ పై జరిగిన కోడి కత్తి దాడికి సంబంధించిన కేసులో విజయవాడ ఎన్ఐఏ కోర్టు విచారణ ప్రారంభించిది. తొలి సాక్షిగా విశాఖ విమానాశ్రయం అసిస్టెంట్ కమాండెంట్ దినేష్ కుమార్ హాజరు కావాల్సి ఉంది. ఈయన ప్రత్యక్ష సాక్షి. అయితే విచారణకు గైర్హాజర్ అయ్యారు. లఆయన తండ్రి చనిపోవడంతో కోర్టుకు హాజరు కాలేకపోయారని దినేష్ తరపు న్యాయవాది ఎన్ఐఏ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి పదిహేనో తేదీకి ఎన్ఐఏ కోర్టు వాయిదా వేసింది. ఇందులో విక్టిమ్ (బాధితుడు) షెడ్యూల్ కూడా ఉండాలని తెలిపింది. ఈ కేసులో బాధితుడు జగన్ కావడంతో... ఆయన కూడా కోర్టుకు వచ్చేలా షెడ్యూల్ ను రూపొందించాలని ఎన్ఐఏను జడ్జి ఆదేశించారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 15కు వాయిదా వేసిన కోర్టు... ఆరోజు విచారణకు జగన్ రావాలని ఆదేశాలు జారీ చేశారు. దాడి జరిగిన నాలుగేళ్లు.. ఎన్ఐఏ చార్జిషీటు దాఖలు చేసిన చాలా కాలం తర్వాత విచారణకు వచ్చింది. విచారణ సందర్భంగా నిందితుడు జనపల్లి శ్రీనివాసరావును పోలీసులు కోర్టు? తీసుకు వచ్చారు. కేసు వాయిదా పడిన తర్వాత మళ్లీ జైలుకు తరలించారు. బాధితుడు జగన్మోహన్ రెడ్డి సైతం హాజరు కావాలని గతంలోనే ఎన్ఐఏ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఢిల్లీలో పెట్టుబడుల సన్నాహక సమావేశం ఉండటంతో జగన్మోహన్ రెడ్డి హాజరు కాలేదు. 2018 అక్టోబర్ 25న 294వ రోజు పాదయాత్ర ముగించుకొని వైఎస్ జగన్ హైదరాబాద్ తిరిగి వచ్చేందుకు విశాఖపట్నం విమానాశ్రయం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన వీఐపీ లాంజ్‌లో ఉండగా.. వెయిటర్..సెల్ఫీ తీసుకుంటానంటూ వైఎస్ జగన్ వద్దకు వచ్చారు. అతను వస్తూనే.. వైఎస్ జగన్‌పై కోళ్ల పందెలకు ఉపయోగించే కత్తితో దాడి చేశాడు. ఈ సమయంలో అప్రమత్తంగా ఉన్న వైఎస్ జగన్ సహాయకులు దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ భుజానికి కత్తి తగలడంతో గాయమైంది. చిన్న గాయం కావడంతో వెంటనే జగన్ విమానం ఎక్కి వెళ్లిపోయారు. కానీ హైదరాబాద్ చేరుకున్న తరవాత సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరారు. ఆ ఆస్పత్రి వైద్యులు తొమ్మిది కుట్లేసినట్లుగా ప్రకటించారు. మూడు వారాల వరకూ రెస్ట్ తీసుకున్నారు. ఇది పెద్ద సంచలనం అయింది.ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న దర్యాప్తు మీద తమకు అనుమానాలు ఉన్నాయని హైకోర్టులో వైసీపీ నేతలు పిటిషన్ వేయడంతో కేసును కోర్టు ఎన్ఐఏకు ఇచ్చింది. విచారణ జరిపిన ఎన్ఐఏ 2019లోనే చార్జిషీటు దాఖలుచేసింది. ఈ దాడి కేసులో మొదటి ముద్దాయిగా జనిపల్లి శ్రీనివాసరావును పేర్కొన్నారు. చార్జిషీటుతో పాటు నిందితుడు శ్రీనివాసరావు విశాఖ జైల్‌లో రాసుకున్న 22పేజీల లేఖను కూడా కోర్టుకు అందజేశారు. ఈ కేసును రహస్యంగా విచారించాలని? విచారణకు సంబంధించిన వివరాలు మీడియాకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని.. మీడియా కూడా విచారణకు సంబంధించిన వివరాలు ప్రచురించకూడదని అప్పట్లో ఎన్ఐఏ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఏప్రిల్ లోపే విశాఖ నుంచి పాలన..

### టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి..



తిరుమల: ఏప్రిల్‌లోపే విశాఖపట్నం నుంచి పాలన ఉంటుందని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అనేక ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకుంటామని చెప్పారు.భీమిలి రోడ్డులోనే చాలా ప్రభుత్వ ప్రాపర్టీలు, ఐటీ భవనాలు ఖాళీగా ఉన్నాయన్నారు.ఏపీ ప్రభుత్వ గెస్ట్ హౌస్ నుంచైనా సీఎం జగన పాలన సాగించవచ్చని సుబ్బారెడ్డి చెప్పారు. పరిపాలనా రాజధానిగా విశాఖ అన్నివిధాలుగా అనుకూలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఎప్పటినుంచో చెబుతున్నామని, వీలైనంత త్వరగా న్యాయపరమైన చిక్కులు అధిగమిస్తామని పేర్కొన్నారు.

## పార్లమెంటుకు ఆర్థిక సర్వేను సమర్పించిన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఇవాళ పార్లమెంటులో ఆర్థికసర్వేను ప్రవేశపెట్టారు. ఇవాళ ఉదయం 11 గంటలకు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకాగానే ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక ప్రసంగం చేశారు. అనంతరం నిర్మలాసీతారామన్ ఆర్థిక సర్వేను పార్లమెంటుకు సమర్పించారు. కాగా, బుధవారం ఆమె ఉభయసభల్లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.ఆర్థిక సర్వే అనేది చాలా ముఖ్యమైన నివేదిక. ఇది గత సంవత్సర ఖాతాలను, వచ్చే సంవత్సరానికి సంబంధించి సవాళ్లను, పరిష్కారాలను గురించి ప్రస్తావిస్తుంది. ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు పర్యవేక్షణలో ప్రతి ఏటా దీన్ని రూపొందిస్తారు. ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో సమర్పించిన అనంతరం మీడియా సమావేశంలో మీడియా అడిగే ప్రశ్నలకు కూడా ముఖ్య ఆర్థిక సలహాదారు సమాధానాలు ఇస్తారు.

# సంపాదకీయం

బుధవారం 01-02-2023

## సౌత్ లో ఉచితాలే.. అనుచితాలా

దక్షిణాది రాష్ట్రాలలో ఎన్నికలు గెలవాలంటే రాజకీయ పార్టీలు పూర్తిగా ఉచితాలపైనే ఆధారపడ్డాయా? ఉచిత పందేరాలే ఎన్నికలలో ఓట్లు కురిపిస్తాయన్న నిర్ణయానికి వచ్చేశాయా? కర్నాటక విషయమే తీసుకుంటే.. పార్టీలు ఉచిత హామీల విషయంలో పోటీ పడుతున్నాయి. ఒక విధంగా నువ్వొకటిస్తే.. నేను నాలుగు ఇస్తా అంటూ ఉచిత వాగ్దానాల విషయంలో పోటీలు పడుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీలు అయితే తామిచ్చే ఉచితాల విషయంలో వేలం పాటలో పాట పెంచుకుంటూ పోతున్నట్లు సాగుతున్నాయి.కర్నాటక అసెంబ్లీకి ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ లేదా మే నెలలో కర్నాటక అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలు హామీలు ఇస్తున్నాయి. హామీల మీద హామీలు గుప్పించేస్తున్నాయి. అయితే ఈ హామీలలో రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటికి సంబంధించినవి ఏమీ ఉండటం లేదు. రాజకీయ పార్టీల హామీలన్నీ పూర్తిగా ఉచితాలకే పరిమితమైపోయాయి. సాధ్యా సాధ్యాలతో సంబంధం లేకుండా కేవలం ఓట్ల యావతో ఆకాసానికి నిచ్చెనలు వేస్తున్నట్లు, అరచేతిలో వైకుంఠం చూపుతున్నట్లుగా వాగ్దానాలు గుప్పించేస్తున్నాయి. మహిళలు తమ ఇంటి వ్యవహారాలను నిర్వర్తించుకోవడానికి ప్రత్యేక అలవెన్స్ హామీని కర్నాటక సీఎం బసవరాజ్ బొమ్మై ప్రకటించారు. ఆ అలవెన్సు దాదాపు 3 వేల మూడు వేల రూపాయలు ఉంటుందంటున్నారు. వచ్చే నెలలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ లోనే ఇందుకు కేటాయింపులు కూడా చేస్తామని చెబుతున్నారు. అదే కోవలో కాంగ్రెస్ తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికీ 200 యూనిట్ల విద్యుత్ ఉచితం అని హామీ గుప్పించేసింది. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వద్రా తాము అధికారంలోకి వచ్చే పక్షంలో ప్రతి మహిళకూ 2,000 రూపాయల చొప్పున కుటుంబ నిర్వహణ భత్యం ఇస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రజలందరికీ ప్రతి నెలా ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేసినా, మహిళలందరికీ కుటుంబ నిర్వహణ భత్యం కింద నెలకు 2,000 రూపాయల చొప్పున చెల్లించినా రాష్ట్ర ఖజానా మీద మోయలేని భారం పడుతుందనడంలో సందేహం లేదు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని విద్యుత్ సరఫరా సంస్థలు ఇప్పటికే పీకల లోతు అప్పుల్లో మునిగిపోయి ఉన్నాయి. అంతే కాక, గతం లో వాగ్దానం చేసిన కొన్ని సంక్షేమ పథకాలు నిధుల కొరత కారణంగా పట్టాలెక్కలేదు. ఇప్పుడు కొత్త వాగ్దానాలను పార్టీలు గుప్పించేస్తున్నాయి. అంటే గతంలో ఇచ్చిన వాగ్దానాలు అటకెక్కేసినట్లేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కర్ణాటకలో వాగ్దానాల మీద వాగ్దానాలు కురిపిస్తున్న పార్టీలు వాటి అమలు గురించి ఆలోచిస్తున్నట్లు కనిపించడం లేదు. ఏదో విధంగా అధికారంలోకి వచ్చేయాలన్న తపన, యావతోనే పార్టీలు వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే

విజయవాడ, జనవరి 31, ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అధికార పార్టీ వైఎస్ఆర్సీపీలో విభేదాలు క్రమంగా బయటపడుతున్నాయి. వరుస ఘటనలతో కృష్ణాజిల్లాలోని నేతలు రోడ్డెక్కుతున్నారు. దీంతో కృష్ణాజిల్లా వైసీపీలో ఎంపీ, ఎమ్మెల్యే వర్గాలు బాహాబాహికి దిగుతున్నాయి.కృష్ణాజిల్లా బందరు పార్లమెంట్ సభ్యుడు బాలశౌరికి, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌కు మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఎంపీ, ఎమ్మెల్యేల వర్గాలు బాహాబాహీకి దిగటం సంచలనంగా మారింది. ఈ ఘటనలో పలువురుకి గాయాలు కూడా అయ్యాయి. అయితే ఈ ఘర్షణను చిత్రీకరిస్తున్న మీడియాపై కూడా సింహాద్రి వర్గానికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. మీడియా వ్యక్తులకు చెందని ఫోన్‌లను కూడా లాక్కొని ధ్వంసం చేశారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వ్యవహారం పై ఎంపీ వర్గం కూడా తీవ్ర ఆగ్రహంతో ఉంది.పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీ వర్గం..జరిగిన ఘర్షణపై మచిలీపట్నం జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వర్గం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. గరికిపాటి శివ అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, కుమారుడు వికాస్ మేనల్లుడిపై కూడా గరికపాటి శివ ఫిర్యాదు చేశారు. సింహాద్రి రమేష్ కుటుంబంతో తనకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో గరికపాటి శివ స్పష్టం చేశారు. పక్కా పథకం ప్రకారమే తమపై దాడి చేశారని వైసీపీ నాయకులంతా చూస్తుండగానే దాడి జరిగిందని పోలీసులకు వివరించారు.గత మూడు నెలలుగా ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నారని, తన పై జరిగిన దాడిలో పోలీసుల హస్తం కూడా ఉందని గరికిపాటి శివ ఆరోపించారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నామని, జగన్‌కు అభిమానంతో పార్టీ కోసం పని చేస్తుంటే, దాడికి దిగటం దారుణమని శివ తన ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలకు మధ్య విభేదాలు కామన్ అయిపోయాయి. బందరు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే పేర్నినాని తో ఎంపీ బాలశౌరికి మధ్య విభేదాలు బహిర్గం అయ్యాయి. పేర్ని నాని, బాలశౌరి వర్గాలు రెండుగా విడిపోయి, బాహాబాహీకి దిగటం పరిపాటిగా మారింది. మంత్రిగా పని చేసిన, ఎమ్మెల్యే పేర్నినాని స్థానికంగా నిర్వహించే కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం పార్లమెంట్ సభ్యులను ఆహ్వానించాల్సి ఉంటుంది. అయితే ప్రోటోకాల్ పాటించకపోవటం పై ఎంపీ వర్గం అనేక సార్లు తమ అభ్యంతరం తెలిపింది. అయినా అధికారులపై ఒత్తిడి కారణంగా ఎంపీ బాలశౌరిని కార్యక్రమాలకు ఆహ్వానించలేదు. దీంతో వీరిద్దరి మధ్య వైరం పతాక స్థాయికి చేరింది. ఈ వ్యవహారంపై సీఎం జగన్ వద్ద కూడా పంచాయితీ జరిగింది. పార్లమెంట్ పరిధిలో జరిగే కార్యక్రమాలకు తనను ఆహ్వానించకపోగా, కనీసం సమాచారం కూడా ఇవ్వటం లేదని, ఏదైనా ఉంటే ఢిల్లీలో చూసుకోండి, ఇక్కడ మీకేం పనంటూ ఎమ్మెల్యే పేర్నినాని చేసిన వ్యాఖ్యల పై ఎంపీ బాలశౌరి తీవ్ర అభ్యంతరం తెలిపారని పార్టీ వర్గాలు అంటున్నాయి. అదే సమయంలో ఎంపీగా బాలశౌరి టీడీపీకి చెందిన వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారని, ఎమ్మెల్యే పేర్ని నాని ఫిర్యాదు చేసినట్లుగా చెబుతున్నారు. దీంతో ఈ వ్యవహారంపై పార్టీ పెద్దలు కూడా విచారణ చేపట్టి నివేదికను జగన్ కు అందించారనే ప్రచారం జరుగుతుంది.

# 49 ఏళ్ల నుంచి వైరం...

తిరుపతి, జనవరి 31, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దాయనగా పిలుస్తుంటారు. చంద్రబాబుకు కొరకరాని కొయ్యగా మారారు. కుప్పంలో చంద్రబాబును ఓడించే బాధ్యతను నెత్తికెత్తుకున్న పెద్దాయన. పెద్దిరెడ్డి ఎంటర్ అయ్యారంటే అక్కడ రౌడీయిజం రాజ్యమేలుతుందని ప్రత్యర్థులు ప్రధానంగా చేసే విమర్శ. కుప్పంలో చంద్రబాబు మాట్లాడుతూ పెద్దిరెడ్డిపై ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు. తాను అనుకుని ఉంటే అసలు చిత్తూరు జిల్లాలో తిరిగే వాడివా రామచంద్రారెడ్డి అని చంద్రబాబు నిలదీశారు. పుంగనూరుకు నువ్వేమైనా పుడింగివని అనుకుంటున్నావా? అని పెద్దిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దిరెడ్డి కూడా తగ్గేదేలే అంటూ ఎదురు దాడికి దిగారు. ఏమనుకుంటున్నావ్? నీ సంగతిని ఎప్పుడో తేల్చా అంటూ పాతరోజులను గుర్తు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, చంద్రబాబునాయుడు మధ్య ఎస్వీ యూనివర్సిటీలో చదువుకునే రోజుల నుంచే రాజకీయ వైరం ఉంది. కాలేజీ రోజుల నుంచి చంద్రబాబుపై తనదే పైచేయి అని పెద్దిరెడ్డి తాజాగా గుర్తు చేయడం విశేషం. అలాగే చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక్క ఓటుతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని సొంతం చేసుకున్నట్టు పెద్దిరెడ్డి గుర్తు చేశారు. తనను పుడింగి అన్న నేపథ్యంలో ఆ పదానికి అర్థం బలమైన వాళ్లని అర్థమని చెబుతూ, తాను ఎలా ఆధిపత్యం చెలాయించారో పెద్దాయన వివరించారు.చంద్రబాబు, పెద్దిరెడ్డి ఒకప్పుడు ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులు. బాబు కంటే పెద్దిరెడ్డి ఒక ఏడాది జూనియర్. చంద్రబాబు ఎకనామిక్స్. పెద్దిరెడ్డి సోషియాలజీ విద్యార్థులు. ఎస్వీయూలో 1970 దశకంలో రెడ్ల విద్యార్థుల ఆధిపత్యం ఉండేది. 1974లో చంద్రబాబు ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో ఎస్వీయూలో పరోక్ష పద్ధతిలో చైర్మన్ ఎన్నికలు జరిగేవి. 1974లో ఎస్వీయూలో ఒకట్రెండు డిపార్ట్‌మెంట్లు మినహా మిగిలిన డిపార్ట్‌మెంట్లన్నీ రెడ్ల సామాజిక విద్యార్థుల మద్దతుదారులే సొంతం చేసుకున్నారు.ఆ ఏడాది కేవీ రమణారెడ్డి అనే విద్యార్థి ఎస్వీయూ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆ మరుసటి ఏడాది 1975లో ఎస్వీ విశ్వవిద్యాలయం చైర్మన్‌గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. పెద్దిరెడ్డికి వ్యతిరేకంగా చంద్రబాబు పని చేసినప్పటికీ ఆయన గెలుపును అడ్డుకోలేకపోయారు. అప్పటి నుంచి వాళ్ల మధ్య మొదలైన వైరం, ఆ తర్వాత కాలంలో కూడా ఇప్పటికీ రాజకీయంగా కొనసాగుతూనే ఉంది. చంద్రబాబులో చతురత ఎక్కువ. పెద్దిరెడ్డికి ఆవేశం ఎక్కువ, లౌక్యం తక్కువ. ఏదైనా మొహం మీదే మాట్లాడే స్వభావం. చంద్రబాబు తనకు అనుకూల పరిస్థితులు లేవని తెలిస్తే... రాజీపడే ధోరణి. ఇదే పెద్దిరెడ్డి విషయానికి వస్తే...ఏటికి ఎదురీదే మనస్తత్వం. ప్రస్తుతం కుప్పం కేంద్రంగా వాళ్లిద్దరి మధ్య తీవ్ర పోరు సాగుతోంది. ఏమవుతుందో చూడాలి.

# అనంతలో జేసీ వర్సెస్ పెద్దిరెడ్డి



అనంతపురం, జనవరి 31, గడచిన కొన్ని రోజులుగా సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటూ రాజకీయ వేడిని రగిలించారు. ఇప్పటికే 68 కేసులు పెట్టారు అంతకుమించి ఏం చేస్తారని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర రెడ్డి అంటున్నారు. అందుకు ప్రతిగా ఈయన కూడా అనుచరులతో డీఎస్పీ చైతన్యపై సుమారుగా 13 కేసులు, ప్రైవేట్ కేసులు వేయించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సైతం ఏమాత్రం తగ్గడం లేదు. " గతంలో మీ ఇంటికే వచ్చాను ... మీ బెడ్రూంలోకి రాలేనా ... నీవు చేసిన ఆరోపణలపై తాడిపత్రి సర్కిల్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా" అంటూ సవాల్ విసురుతున్నారు. తాడిపత్రిలో సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. స్థానిక డీఎస్పీ చైతన్య సహాయ సహకారాలతో ఎమ్మెల్యే ఇసుక అమ్ముకుంటూ, గంజాయి, మట్కాలలో వాటాలు పంచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు.పెద్ద ఎత్తున భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రతిపక్షాలపై కేసులు పెట్టి భయపెడుతున్నారని ధ్వజమెత్తుతున్నారు. "అరేయ్ ... ఒరేయ్" అంటూ సంభోదిస్తూ అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నారు. డీఎస్పీ చైతన్యను ఉద్దేశించి నాలుగు రోజుల క్రితం మాట్లాడుతూ " వీడు పోలీసు జీతం తీసుకుంటున్నాడు కానీ పోలీసు కాదు.. మొన్న థర్డ్ జెండర్ అని అన్నాను వీడు అది కూడా కాదు.. దేనితో కంపేర్ చేయాలో తెలియడం లేదు.. ప్రపంచంలో ఏ జాతికి చెందనివాడు ఈ చైతన్య... ఎస్పీ, డీఐజీలు విచారణ నిర్వహించాలి".అని తీవ్రంగా హెచ్చరించారు. దీనిపై గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందించారు. "అబ్బకు అమ్మకు పుట్టి ఉంటే తాడిపత్రి పోలీస్ స్టేషన్ సర్కిల్లో నేను కూర్చుంటా.. మూడు సంవత్సరాల్లో నేను ఏం చేశానో చెబుతాను.. 30 సంవత్సరాలలో మీ ఇద్దరు అన్నదమ్ములు ఏం చేశారో చెప్పాలి. బహిరంగ చర్చకు రావాలి." అంటూ సవాల్ విసిరారు.ఇలా సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు, సవాళ్లు విసురుకుంటూ మధ్యలో పోలీసు శాఖను మరీ ముఖ్యంగా డీఎస్పీని టార్గెట్ చేయడంతో తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు మౌనం దాల్చడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ముందు ముందు ఇంకెలా ఉంటుందోనని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# డీజీపీ రేసులో సునీల్..?

విజయవాడ, జనవరి 31,డాక్టర్ సునీల్ కుమార్ ఐపీఎస్. ఏపీలో ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. నిన్న మొన్నటి వరకూ ఏపీ సీఐడీ చీఫ్ గా బాధ్యతలను నిర్వర్తించిన ఈయన తీరు అత్యంత వివాదాస్పదంగా మారింది. ఆ వివాదాస్పద వైఖరి కారణంగానే సునీల్ కుమార్ ఐపీఎస్ రాష్ట్రంలో పరిచయం అక్కర్లేని పేరుగా మారింది.వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణం రాజు అరెస్టు, మ్యాన్ హ్యాండలింగ్, ఐటీడీపీ చీఫ్ చింతకాయల విజయ్ నివాసంపై సీఐడీ పోలీసుల దాడి వంటి ఘటనలన్నీ ఈయన హయాంలోనే జరిగాయి. జర్నలిస్టు అంకబాబును అర్ధరాత్రి అరెస్టు చేయడం కూడా సీఐడీ చీఫ్ గా సునీల్ కుమార్ ఉన్న సమయంలోనే జరిగింది. దాదాపు ఏపీ సీఐడీ చీఫ్ గా సునీల్ ఉన్న కాలంలో ఆ దర్యాప్తు సంస్థ డీల్ చేసిన కేసులన్నీ వివాదాస్పదమైనవే.ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం ఎత్తే వారిని టార్గెట్ చేసి ఉద్దేశ పూర్వకంగా కేసులు బనాయించేవారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏపీ సీఐడీ జగన్ సర్కార్ కు అనుకూలంగా పని చేస్తున్నదన్న ఆరోపణలూ ఉన్నాయి. అయితే సునీల్ కుమార్ ను జగన్ సర్కార్ హఠాత్తుగా బదిలీ చేసింది. అలా బదిలీ చేయడానికి రోజుల ముందు ఆయనకు పదోన్నతి కల్పించింది. దాంతో ఆయనను ఏపీ డీజీపీగా నియమించే అవకాశాలున్నాయని అప్పట్లోనే పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇప్పుడు తాజాగా ఆయనను ఏపీ డీజీపీగా నియమించనున్నారని విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం డీజీపీగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డి సెలవుపై వెళ్లనున్నారని, దీంతో ఆయన స్థానంలో సునీల్ కుమార్ ను నియమించనున్నారని, ఏ క్షణంలోనైనా ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నాయనీ అంటున్నారు.సీఐడీ చీఫ్ గా ఉన్న కాలంలో సునీల్ కుమార్ ను ప్రభుత్వం తన రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వినియోగించుకుందనీ విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శించాయి. ఆయనను బదిలీ చేసిన సమయంలోనే సునీల్ కుమార్ కు మరింత కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని అప్పట్లోనే రాజకీయ వర్గాలు అంచనా వేశాయి. ఇప్పుడు ఆ అంచనాలే వాస్తవమని తేలిందని అంటున్నారు.

# గృహసారథులు కాపాడతారా....

గుంటూరు, జనవరి 31, ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతను తగ్గించడానికి వైసీపీ అధిష్ఠానం నడుం బిగించింది. ఇందులో భాగంగా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల నియామకాలను చేపట్టింది. పార్టీ నిర్మాణాన్ని బలోపేతంపై దృష్టి పెట్టింది. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించి వ్యతిరేకతను తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నది. అలా చేయడం వల్ల కార్యకర్తల్లో నెలకొని ఉన్న అసంతృప్తిని కొంత మేరైనా తగ్గించవచ్చని భావిస్తున్నది.సీఎం జగన్?వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందనే దానిపై వైసీపీలో చర్చ మొదలైంది. వైసీపీ కార్యకర్తల్లో గూడు కట్టుకున్న ఆక్రోశాన్ని తొలగించేందుకు నెల్లూరు రూరల్ ?ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్?రెడ్డి బృహత్తర పథకాన్ని ప్రకటించారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తానంటూ భరోసా ఇస్తున్నారు. అందుకోసం తన స్నేహితులు, బంధువులు, మరికొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ పాటికే కొన్ని కార్పొరేట్ ?ఆస్పత్రులను సంప్రదించినట్లు పేర్కొన్నారు. కనీసం ఆ నియోజకవర్గంలో పనిచేస్తోన్న కార్యకర్తలను తమను ప్రత్యేకంగా గుర్తించారనే భావన నెలకొల్పే ఉద్దేశం కావొచ్చు. సహజంగానే ఎమ్మెల్యే శ్రీధర్?రెడ్డి నిరంతరం జనంలో ఉంటారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు ఏమీ చేయలేదనే అసంతృప్తికి చెక్?పెట్టేందుకు ఇది కొంతైనా పనిచేస్తుందని ఆశించి ఉండొచ్చు.నెల్లూరు, కడప జిల్లాల సమన్వయకర్త, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తూనే మరో అడుగు ముందుకేశారు. ఆయన నియోజకవర్గంలోని ఒంగోలులో సొంతంగా సామాజిక పింఛన్లు ఇస్తున్నారు. వివిధ కారణాల రీత్యా ఇటీవల తొలగించిన పింఛన్లతోపాటు ఇంకా తమకు అర్హత ఉండీ అందలేదంటున్న వారి జాబితా సేకరించారు.వాళ్లతో మళ్లీ దరఖాస్తు చేయించినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు కొంత సమయం పడుతుంది. అప్పటిదాకా ఆగితే వ్యతిరేకత పెరుగుతుందని భావించినట్లుంది. సుమారు రెండు వేల మందికి ఆయన సొంత డబ్బు వెచ్చించి ప్రతి నెలా పింఛన్లు అందజేస్తున్నట్లు బాలినేని అభిమానులు చెబుతున్నారు.ఇవన్నీ ఒక ఎత్తయితే గృహ సారథులు, గ్రామ, వార్డు సచివాలయ కన్వీనర్లుగా కార్యకర్తలను నియమించడం వెనుక సీఎం జగన్? పెద్ద వ్యూహమే ఉన్నట్లు సమాచారం. ఇటు కార్యకర్తలను పట్టించుకోలేదనే దానికి చెక్?పెట్టొచ్చు. మరోవైపు ప్రజలను నేరుగా కలిసి మాట్లాడడం ద్వారా కొంత వ్యతిరేకతను తగ్గించ వచ్చనేది కావొచ్చు. ఎవరికి ఏ సమస్య ఎదురైనా పక్కనోడు పట్టించుకునే రోజులు కావివి.ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు ఫక్తు స్వార్థపూరిత పరిస్థితుల్లో జనం కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటి సమయంలో 'అధికార పార్టీ నుంచి మేమొచ్చాం. మీ సమస్యలు చెప్పండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం!' అంటూ గృహ సారథులు వెళ్తే.. సమస్యలు పరిష్కారం అయినా కాకున్నా ముందు తమ గోడు వినేవాళ్లున్నారనే ఓ సాంత్వన లభిస్తుంది.ఈ ఎత్తుగడ సక్రమంగా అమలైతే పార్టీ అధిష్ఠానం అనుకున్నట్లే ఫలితాలు రావొచ్చు. ఆక్రోశంలో ఉన్న కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేస్తారా! ఇన్నాళ్లూ తమను గాలికొదిలేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్యకర్తల ప్రమేయం లేకుండా చేశారు. ఇప్పటిదాకా వలంటీర్లు, సచివాలయాలు, కలెక్టర్లు, సీఎం జగన్‌తోనే పాలన మొత్తం సాగించారు. మళ్లీ ఎన్నికల నాటికి గుర్తొచ్చామా అనే అసంతృప్తి వీడి ఏమేరకు పనిచేస్తారనేది పార్టీ నాయకత్వంలో ఆందోళన రేకెత్తిస్తోంది.కార్యకర్తలు గత ఎన్నికల్లో మాదిరి కృషి చేయకుంటే వలంటీర్లతో నెట్టుకు రాలేమని ఈపాటికే అధిష్ఠానం గుర్తించింది. ఇప్పుడు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను తగ్గించాలన్నా కార్యకర్తలను బలోపేతం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. దీని ద్వారా ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతను కొంతమేర తగ్గించడానికి దోహదపడుతుందనేది పార్టీ అధిష్ఠానం ఆలోచన కావొచ్చు. ఈ దిద్దుబాటు చర్యలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయనే దానిపై పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి.

# సీమ రైతులకు రబీ టెన్షన్

కర్నూలు, జనవరి 31, రబీ పంటల సాగు రైతులకు గంగ బెంగ పట్టుకుంది. తెలుగు గంగ కింద సాగవుతోన్న పంటలకు ప్రభుత్వం ఏప్రిల్ 10 వరకు మాత్రమే నీరిస్తామని ప్రకటించింది. కనీసం ఏప్రిల్ చివరి వరకైనా నీరివ్వాలని, లేకుంటే పంటలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మే 10 వరకు సాగు నీరివ్వాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే జలాశయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు. నంద్యాల జిల్లాలో 7 నియోజక వర్గాలు, 489 గ్రామ పంచాయతీలు, 3.67 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. రాయలసీమ జిల్లాలకు సాగు నీటి అవసరాలు తీర్చే తెలుగు గంగ లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తుంది. అందులో అంతర్భాగమైన జిల్లాలోని వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద తెలుగు గంగ సాగు నీటిని అందించేందుకు అధికారులు జిల్లాల విభజన సమయంలో 1.14 లక్షల ఎకరాలను స్థిరీకరించారు. అందులో రబీ సీజన్‌లో 84 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు.ప్రస్తుతం రబీ సీజన్‌లో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద బండి ఆత్మకూరు, వెలుగోడు, మహానంది మండలాల్లోని 14 గ్రామాలైన వెలుగోడు, చిన్న దేవలాపురం, వెంగళరెడ్డి పేట, నారాయణపురం, మోత్కూరు, బోయరేవుల, సింగవరం, సోమయాజులపల్లి, ఈర్నపాడు, కడమలకాల్వ, తిమ్మనపల్లి, లింగాపురం తదితర గ్రామాల్లో దాదాపు 32 వేల ఎకరాల్లో వరి నారుమళ్లు, నాట్లు వేశారు. వెలుగోడు రిజర్వార్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 16 టీఎంసీలు కాగా ప్రస్తుతం 12.500 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వేసవిలో తాగు నీటి అవసరాల కోసం 3 టీఎంసీలు వాడుకున్నా ఇంకా 9.500 టీఎంసీల నీటిని రబీ రైతులకు మే 10 వరకు నీటిని ఇవ్వవచ్చు.వరి సాగు కోసం దుక్కి మొదలుకొని ఎరువులు, మందులు, కూలీలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేశారు. ఇంకా మూడు నెలల కాల వ్యవధి ఉండడంతో మరో రూ.15 వేల నుంచి రూ.20 వేలు ఖర్చయ్యే అవకాశం ఉంది. ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి కారణంగా చాలా మంది రైతులు పంటలు నష్టపోయారు. కనీసం రబీ సీజన్‌లో ఐనా పంటల దిగుబడి వస్తుందనే ఆశతో బ్యాంకర్లు అప్పులివ్వకపోయినా వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి మరీ పంటలు సాగు చేశారు. ఇంత చేసినా ఏప్రిల్ నెల చివర్లో నీరివ్వమని అధికారులు తేల్చి చెప్పడంతో రైతులు కలత చెందుతున్నారు.గతంలో ఇదే సమస్య తలెత్తింది. ఆ సమయంలో వెలుగోడు రిజర్వాయర్ లో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండేది. అయినా రైతులు రబీలో వరి పంటలు సాగు చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 13 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అయినా ఏప్రిల్ చివరి వరకు ఎందుకు నీరివ్వరని రైతులు ప్రశ్నిస్తున్నారు. గతేడాది 18 కిలోమీటర్ల పొడవునా కాల్వ పనులు చేస్తున్నామని నీరివ్వలేదు. ఈ సారి కూడా నీరివ్వకపోతే 30 వేల ఎకరాల్లో సాగు చేసే రైతులు దాదాపు రూ.50 కోట్ల మేర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అధికారులు మాత్రం 66 రోజుల పాటు వారబందీ ప్రకారం నీటిని విడుదల చేస్తామని చెప్పడం రైతులను ఆందోళనలోకి నెట్టేసింది.రబీ రైతుల ఆయకట్టు రైతులకు ఏప్రిల్ చివరి వరకు సాగు నీరు అందితే రైతుల పంటలన్నీ చేతికందుతాయి. అధికారులు ప్రకటన చేసినట్లుగా నీరు విడుదల చేస్తే మాత్రం ఈ సారి కూడా రైతులు దాదాపు రూ.50 కోట్ల మేర నష్టపోయే ప్రమాదం ఉంది. రిజర్వాయర్‌లో 12.500 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా

## -నేడు ఆమె వర్ధంతి

అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మరియు ఇండో-అమెరికన్ మహిళ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన కల్పనా చావ్లా కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదంలో మరణించి నేటికి సరిగ్గా 20 ఏళ్లు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ కొలంబియా నౌక ప్రమాదానికి గురికావడంతో





అమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు. కల్పనా చావ్లా 1962 మార్చి 17 న హరియాణాలోని కర్నాల్లో ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. లింగవివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహ. చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1980లో అమెరికా వెళ్లారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. అదే ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్గా సేవలు అందించారు. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు. ఆ తర్వాత యాత్ర ముగించుకుని వస్తుండగా 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా వ్యోమనౌక కూలిపోవడంతో ఆమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు దుర్మరణం పాలయ్యారు. ఫ్లయింగ్ ఇన్స్ట్రక్టర్ జీన్ పియరీ హ్యారీసన్ను 1983లో కల్పన వివాహం చేసుకున్నారు. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్కు కల్పనా చావ్లా పేరు పెట్టారు.

# నేడు భారతీయ తీర రక్షణ దళ దినోత్సవం

భారతీయ తీర రక్షణ దళం 1977 ఫిబ్రవరి 1న ఏర్పాటైంది. 1978 ఆగస్టు 18న తీరరక్షక దళ చట్టాన్ని చేయడంతో ఈ రక్షణ దళం భారత యూనియన్ సాయుధ బలంలో ఒక భాగంగా రూపొందింది. 10 ఓడరేవులు, 3,700 కి.మీ. తీరప్రాంత సరిహద్దులను శత్రువుల బారి నుంచి కాపాడడం, తీరం వెలుపల ఉన్న పారిశ్రామిక స్థావరాలను రక్షించడం, ఆపదలో ఉన్న మత్స్యకారులను రక్షించడం, స్మగ్లింగ్ వ్యతిరేక చర్యలలో కస్టమ్స్ శాఖకు తోడ్పాటు అందిస్తూ, సముద్ర సంబంధ వాతావరణ రక్షణ మొదలైనవి ఈ దళం విధులు. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌక దళం అవసరం ఏర్పడింది. ఇందు కారణంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. 1971 ఆగస్టులో సమితి తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీర రక్షణకు కావాల్సిన వనరులను నౌక దళానికి సమకూర్చింది. కొంత కాలం తరువాత అప్పటి నౌక దళాధిపతి అడ్మిరల్ కోహ్లీ ఒక స్వతంత్ర బలగ ఏర్పాటునకు రక్షణ శాఖ కార్యదర్శికి ప్రతిపాదించారు. ఇందు కారణముగా సెప్టెంబర్ 1974, రుస్తంజి సమితి ఏర్పాటు అయింది. సమితి నివేదిక కారణంగా, 1978 ఆగస్టు 18న పార్లమెంట్ తీర్మానం ఆధారంగా భారతీయ తీరరక్షక దళం ఏర్పాటైంది. వైస్ అడ్మిరల్ వి ఏ కామత్ మొదటి అధిపతి గా నియమించబడ్డారు. ఏర్పాటు సమయంలో ఏడు నౌకలు కేటాయించబడ్డాయి. అప్పటి నుండి దళంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి.

# మాల ల ఐక్యత అభివృద్ధి కోసమే జై భీమ్ మాల మహాసేన : అధ్యక్షులు పల్లెకొండు సంపత్

కడప సిటి జనవరి 31: మాలల అభివృద్ధి కోసమే జైభీం మాల మహాసేన పనిచేస్తోందని అధ్యక్షులు పల్లె కొండు సంపత్ కుమార్ అన్నారు మంగళవారం జై భీమ్.మాల మహాసేన మొదటి వార్షికోత్సవంసందర్భంగా స్థానిక మసాపేట లో బాబాసాహెబ్ అంబెద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా మొదటి వార్షికోత్సవము నిర్వహిం చారు ఈ సందర్భంగా జై భీమ్ మాల.మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ తెలుపుతూ మాలల అభివృద్ధి ఐక్యత కోసమే మాల మహాసేన ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ సంవత్సర కాలంలో కడప నగరం లో ప్రతి దళిత వాడలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలు పంపిణీ



చేసి అందరినీ ఐక్యం చేశామని చెప్పారు అలాగే కడప నగరం లోని ప్రముఖులకు భారత రాజ్యాంగం పుస్తకాలు అందించామ న్నారు .దళిత పిల్లల కు ప్రైవేట్ స్కూల్ లో చదువు చెప్పించామని, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి దళిత కుటుంబం అందుకునే లా సహకారాన్ని ఇచ్చామన్నారు మాల లకు ఏ సమస్య వచ్చినా అండగా మాల మహాసేన ఉంటుందని చెప్పారు మాల లు సామాజిక రాజకీయ ఆర్థిక ఎదుగుదల కు మాల మహాసేన సహకారము మాలలకు అన్ని వేళలా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల మహాసేన ఉపాధ్యక్షుడు బండి రమణ, ప్రధాన కార్యదర్శి చైతల్య, కోశాధికారి శ్యాంసున్, కార్యదర్శి బల్లి చిన్ని, కార్యవర్గ సభ్యులు కొమ్మలపాటి లావణ్య, రత్న కుమారి, సుశీలమ్మ, వసంత్,ఇరగయ్య,చంద్ర,అయ్యవరయ్య, కొమ్మలపాటి సుబ్బారాయుడు, వినోద్ కుమార్,నాగార్జున,ప్రణవతి తదితరులు పాల్గొన్నారు

# సైకిల్ కు ఎన్నారైలే....

విజయవాడ, జనవరి 31, లుగుదేశం పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా కష్టాల్లో ఉంది. రాజకీయంగా, ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఎదుర్కొంటుంది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు కూడా ఆర్థికంగా చితికిపోయి ఉన్నారు. చంద్రబాబు, లోకేష్ ల కార్యక్రమాలకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వైరం పెట్టుకోవడంతో పెద్దగా ఫండ్స్ కూడా పార్టీకి చేరలేదు. దీంతో పాటు జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల ఆర్థిక మూలాలపై దెబ్బకొడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఆర్థికంగా బలమైన నేతలు అవసరం. అధికార వైసీపీని వచ్చే ఎన్నికల్లో తట్టుకోవాలంటే ఆషామాషీ కాదు. గత ఎన్నికల కంటే రెట్టింపు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రచారం దగ్గర నుంచి ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించే వరకూ అయ్యే ఖర్చు కోట్లలోనే ఉంటుంది. అయితే పార్టీ పరంగా ఈసారి ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు తప్పించి జనరల్ కేటగిరిలో ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులకు నిధులు అనుకున్నంత సమకూరే అవకాశం లేదు. ఈ విషయాన్ని చంద్రబాబు పార్టీ అంతర్గత సమావేశాల్లో పలుమార్లు చెబుతూ వస్తున్నారు ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీకి ఎన్ఆర్ఐలు క్యూ కడుతున్నారు. చంద్రబాబు కూడా కొన్ని చోట్ల ఎన్ఆర్ఐలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వారయితే కొత్త వ్యక్తి కావడం, డబ్బులు ధారాళంగా ఖర్చు పెట్టే స్థోమత కలిగి ఉండటంతో వారిని ఎంపిక చేయడం తప్పదని చంద్రబాబు భావిస్తున్నారు. నలభై శాతం యువత కోటాలో కూడా వీరిని ఎంపిక చేసే అవకాశముందని తెలుస్తోంది. ఎన్నికల వరకూ అయ్యే ఖర్చును నియోజకవర్గాలకే కాకుండా పార్టీని రాష్ట్ర స్థాయిలో కొంత ఆదుకోవాలంటే ఎన్ఆర్ఐలు తప్పనిసరి అని చంద్రబాబు డిసైడ్ అయినట్లు కనపడుతుంది. వీకెండ్ లో చంద్రబాబు హైదరాబాద్ వెళ్లినప్పుడు ఎన్ఆర్ఐలు వెళ్లి కలసి తమ భవిష్యత్ పై భరోసా పొందుతున్నారని పార్టీలో వినిపిస్తున్న టాక్. ఇప్పటికే తిరువూరు నియోజకవర్గ ఇన్ఛార్జిగా దేవదత్ ను నియమించారు. ఆయన తనపని తాను చేసుకుపోతున్నారు. అలాగే గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నానిని ఎదుర్కొనాలంటే వెనిగండ్ల రామును అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే సంక్రాంతి కానుకల పేరిట ఆయన ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఇటీవల తొక్కిసలాట జరిగి ముగ్గురు మరణించిన గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి కూడా ఉయ్యూరు శ్రీనివాస్ పేరు వినపడుతుంది. ఎస్ కోట నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ కృష్ణమోహన్ పేరు వినపడుతుంది. చంద్రబాబు ఇటీవల పర్యటన ఖర్చు మొత్తాన్ని కృష్ణమోహన్ ఖర్చు పెట్టుకున్నారని టాక్. దీంతో పాటు మరికొన్ని నియోజకవర్గాలకు కూడా తాము పోటీ చేస్తామని ఎన్ఆర్ఐలు క్యూకడుతుండటంతో చివరి నిమిషంలో చంద్రబాబు టిక్కెట్ ఎవరికి ఇస్తారన్న టెన్షన్ పాత నేతల్లో వ్యక్తమవుతుంది.

# కడప బెంగళూరు రైల్వే లైన్ కు నిధులు కేటాయించాలి

## కడప జిల్లా కేంద్రంలో హంసఫర్ రైలును ఆపాలి



కడప రూరల్ జనవరి 31: భారత దేశ స్వతంత్ర చరిత్రలో రాయలసీమలో బ్రిటిష్ వాళ్ళు వేసిన రైల్వే లైన్ తప్ప మన ప్రభుత్వం వారు ఒక్క రైలు మార్గం కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుగా లేదా అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కడప రైల్వే మేనేజర్ నరసింహా రెడ్డి ని కలసి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే నిధులు, పనులు పూర్తి ఆ మాటలు దేవుదేరుడు, ఒకే కుటుంబ సభ్యులు సోదరులు ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యులు సొంత జిల్లా కేంద్రమైన కడప రైల్వే స్టేషన్లో హంసఫర్ రైలు ఆగకుండా వెళుతుందంటే ముఖ్యమంత్రి వారి సోదరుడికి ఏ పాటి గౌరవం ఉందో అద్దం పడుతుందని ఆయన తెలిపారు. ఆనాటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి మనకు రావలసిన నిధులను పొందగలమని చెప్పిన ఈయన, 25 కాదు 32 మంది ఎంపీలు ఉన్నప్పటికీ ఎన్ని రైల్వే లైన్లు పూర్తి చేశావో చెప్పాలని ఆయన కోరారు. కడప జిల్లా వాసుల చిరకాలక కోరిక అయిన కడప బెంగళూరు, కడప విజయవాడ నెల్లూరు మీదుగా, ఇంతవరకు మోక్షం లభించలేదు ఈ బడ్జెట్ లో నైనా కేంద్ర ప్రభుత్వం రాయలసీమకు న్యాయంగా రావలసిన నిధులను కేటాయించా లని ఆయన డిమాండ్ చేశారు75 ఏళ్ల స్వతంత్ర చరిత్రలో రైల్వేలో కేంద్రం రాయలసీమకు తీరని అన్యాయం తలపెట్టారు ప్రశ్నించే గొంతు మచ్చుకైనా కనపడలేదు వినపడలేదు ప్రజలు ఉద్యమ బాట పట్టక మునుపే రాయలసీమలోని పెండింగ్ లో ఉన్న అన్ని రైల్వే పనులను పూర్తిచేయాలని, కడపలో హంసఫర్ రైలును నిలిపి ముఖ్యమంత్రి గౌరవం నిలబెట్టాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చేపల సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, తస్లిం, ప్రసాద్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాల ల ఐక్యత, అభివృద్ధి కోసం జై భీమ్ మాల మహాసేన కృషి : అధ్యక్షులు పల్లెకొండు సంపత్

కడప సిటి జనవరి 31: ఉదయం న్యూస్: మాలల అభివృద్ధి కోసమే జైభీం మాల మహాసేన పనిచేస్తోందని అధ్యక్షులు పల్లె కొండు సంపత్ కుమార్ అన్నారు మంగళవారం జై భీమ్.మాల మహాసేన మొదటి వార్షికోత్సవంసందర్భంగా స్థానిక మసాపేట లో బాబాసాహెబ్ అంబెద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా మొదటి వార్షికోత్సవము నిర్వహించారు ఈ సందర్భంగా జై భీమ్ మాల.మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ తెలుపుతూ మాలల అభివృద్ధి ఐక్యత కోసమే మాల మహాసేన ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ సంవత్సర కాలంలో కడప నగరం లో ప్రతి దళిత వాడలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలు పంపిణీ చేసి అందరినీ ఐక్యం చేశామని చెప్పారు అలాగే కడప నగరం లోని ప్రముఖులకు భారత రాజ్యాంగం పుస్తకాలు అందించామ న్నారు .దళిత పిల్లల కు ప్రైవేట్ స్కూల్ లో చదువు చెప్పించామని, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి దళిత కుటుంబం అందుకునే లా సహకారాన్ని ఇచ్చామన్నారు మాల లకు ఏ సమస్య వచ్చినా అండగా మాల మహాసేన ఉంటుందని చెప్పారు మాల లు సామాజిక రాజకీయ ఆర్థిక ఎదుగుదల కు మాల మహాసేన సహకారము మాలలకు అన్ని వేళలా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల మహాసేన ఉపాధ్యక్షుడు బండి రమణ, ప్రధాన కార్యదర్శి చైతల్య, కోశాధికారి శ్యాంసున్, కార్యదర్శి బల్లి చిన్ని, కార్యవర్గ సభ్యులు కొమ్మలపాటి లావణ్య, రత్న కుమారి, సుశీలమ్మ, వసంత్,ఇరగయ్య,చంద్ర,అయ్యవరయ్య, కొమ్మలపాటి సుబ్బారాయుడు, వినోద్ కుమార్,నాగార్జున,ప్రణవతి తదితరులు పాల్గొన్నారు

# హిందూ ధర్మం కోసం కట్టుబడి ఉంటా

హైదరాబాద్, జనవరి 31,మంగళ్ హాట్ పోలీసుల నోటీసుపై గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తనదైన శైలిలో స్పందించారు. తెలంగాణ నుంచి తరిమేసినా సిద్దంగా ఉన్నానని, నోటీసులకు భయపడేది లేదంటూ స్పష్టం చేసారు. దేశవ్యాప్తంగా గోరక్షణ , మతమార్పిడి చట్టాల కోసం ముంబాయిలో పోరాటం చేస్తే ఇక్కడ తెలంగాణాలో పోలీసులు ఎందుకు స్పందిస్తున్నారంటూ మంగళ్ హాట్ పోలీసులను ప్రశ్నించారు రాజాసింగ్. తాను ఈ రోజు ముంబాయిలో ఉన్నానంటూనే నోటీసులోని అంశాలతోపాటు తన అభిప్రాయాన్ని, తనపై పోలీసులు చేస్తున్న ఆరోపణలపై స్పందించారు.మంగళ్హాట్ పోలీసులు రాజాసింగ్కు తాజాగా నోటీసులు ఇవ్వడం, వాటిపై ఈరోజు రాజాసింగ్ తీవ్ర స్పందించడం వెనుకు కారణం ఇటీవల ముంబయిలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభ. ఈ సభలో రాజాసింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభ అనంతరం రాజాసింగ్ ముంబాయిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో రాజాసింగ్ పాల్గొనడాన్ని తప్పుబడుతున్నారు మంగళ్ హాల్ పోలీసులు. పీడీయాక్ట్ కేసులో హైకోర్టు అనుమతితో బెయిల్ పై బయటకు వచ్చిన రాజా సింగ్ ఇలా బహిరంగ సభల్లో పాల్గొనడం నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తోందని నోటీస్లో పేర్కొన్నారు. అందులోనూ ముంబయిలో జరిగిన సభలో చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, బెయిల్ షరతులు ఉల్లంఘించి ఇలా సభలు, సమావేశాల్లో పాల్గనడంతోపాటు ఓ వర్గాన్ని రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేయడంపై నోటీసులలో వివరణ కోరారు.ఇలా బెయిల్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా మరోసారి చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు మంగళ్ హాట్ పోలీసులు. అయితే నోటీసులపై రాజాసింగ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు ముంబయిలో ఉన్నానంటూ రాజాసింగ్ విడుదల చేసిన వీడియో ఆసక్తి రేపుతోంది.ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన తాజా వీడియోలో తెలంగాణా ప్రభుత్వాన్ని, పోలీసులను టార్గెట్ చేస్తూ అనేక కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీసులు నాకు ఓ లవ్ లెటర్ పంపారు అంటూ మొదలు పెట్టిన రాజాసింగ్... అనేక అంశాలపై నేరుగా తన వైఖరి స్పష్టం చేశారు. నేను ముంబయిలో జరిగిన సభలో పాల్గొంటే తప్పేంటని పోలీసులను ప్రశ్నించారు. లవ్ జిహాద్, మతమార్పిడులు, గో రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలని , కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సభ నిర్వహించారు. ఆ సభలో పాల్గొన్న నేను చట్టాలు తేవాల్సిన ఆవశ్యకతపై మాత్రమే మాట్లడాను. అందుకు మీరు ఎందుకు స్పందిస్తున్నారు. అదికూడా తెలంగాణాలో జరిగిన సభకాదు, మహారాష్ట్రలో జరిగిన సభ..అక్కడ సభ జరిగితే మీరు ఎందుకు మాట్లడుతున్నారని ప్రశ్నించారు రాజాసింగ్.తాజాగా రాజాసింగ్ వ్యాఖ్యలు మరోసారి సంచలనం రేపాయి. పీడీ యాక్ట్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత ఇటు పోలీసుల తీరుపై అటు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకపడటం ఇదే తొలిసారి కావడంతో రాజాసింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఓ మతాన్ని విస్మరించారని పీడీయాక్ట్ నమోదు చేయడం, రాజాసింగ్ను జైలుకు పంపడం తెలిసిందే. అయితే ఆ తరువాత కొద్ది రోజులపాటు మౌనంగా ఉన్న రాజాసింగ్ తాజాగా విమర్మల స్పీడ్ పెంచడంపై ఆసక్తి నెలకొంది. ప్రస్తతం తాను ముంబయిలో ఓ కేసు విచారణలో హాజరైయ్యేందుకు కోర్టుకు వెళ్తున్నాని, గతంలో ముంబయిలో కాంగ్రెస్ పార్టీ తనపై కేసుపెట్టిందని, ఆ కేసు విచారణ నిమిత్తం ముంబయిలో ఉన్నానంటూ మొదలుపెట్టిన రాజాసింగ్ మంగళ్ హాట్ పోలీసులు,ఇటు తెలంగణా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# పార్కులు ప్రైవేటుపరం చేయొద్దు

విశాఖపట్నంఅభివృద్ధి పేరుతో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతి ద్వారా 283 ఎకరాల ముడసరలోవ పార్క్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చద్దని తెలుగుదేశం పార్టీ విశాఖ నగరంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించింది. జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర ఆ పార్టీ నేతలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముడసర లోవ పార్కును అమ్మావద్దని డిమాండ్ చేశారు. వైసిపి అధికారం లోకి వచ్చిన దగ్గర నుంచి విశాఖలో భూముల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే వాటర్ కన్సర్వేటివ్ జోన్ గా ఉన్న ముడాసరలోవ భూములను రిక్రియే షన్ జోన్ గా మార్చి ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పే కుట్రలు చేస్తున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. పబ్లిక్ భాగస్వామి లేకుండా నియంతృత్వంగా ఇటువంటి చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నా రు.

# వైద్యం అంటే వైఎస్ఆర్ తండ్రి బాటలో తనయుడు డిప్యూటీ సీఎం అంజాద్ భాష



కడప కల్చరల్ జనవరి 31 దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ముందుచూపుతో రిమ్స్ పెద్ద ఆస్పత్రిని ఏర్పాటు చేసి వైద్యం అంటే వైయస్సార్ అనే పేరు వచ్చే విధంగా కృషి చేసిన మహినీడని తండ్రి బాటలోనే తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్య వైద్యానికి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి జిల్లాలో రిమ్స్ ఆసుపత్రికి మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఔషధ నియంత్రణ పరిపాలన నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పేర్కొన్నారు మంగళవారం రిమ్స్ ఆసుపత్రి ఆవరణంలో డ్రగ్స్ నూతన కార్యాలయం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ప్రజలకు వైద్య ఆరోగ్య మునకు డ్రగ్స్ మెరుగైన వైద్యము మందుల అందించడానికి ఈతను ఈ నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని కొనియాడారు అనంతరం డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ నాగ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నూతన 12 డ్రగ్స్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా రిమ్స్ ఆసుపత్రి నందు డ్రగ్స్ నూతన కార్యాలయమును ప్రారంభించడం జరిగిందన్నారు కడప జిల్లా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి నరసింహమూర్తి, టౌన్ ప్రెసిడెంట్ కోట సుబ్బారావులు మాట్లాడుతూ వైఎస్ఆర్ అంటే ఆరోగ్యం అని ఒక ఈ నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. నాణ్యమైన మందులతో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు బండి నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, హజ్ కమిటీ చైర్మన్ లాల్ భాష, కార్పొరేటర్ షఫీ, వైసిపి నాయకులు జిల్లాని భాష, కడప డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మాధవి, జమ్మలమడుగు డిఐ వెంకటకృష్ణ, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి జయరాములు, మదనపల్లి ఆఫీస్ సూపర్నెంట్ ఎం శివశంకర్, ఏపీఎంఐడీసీ ఈఈ సురేంద్ర నాథ్ రెడ్డి, సభ్యులు కేశవ,మురళి, సురేష్ బాబు, కాజా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ కె సుబ్బన్న సుబ్బన్న జీవితం అందరికీ ఆదర్శం సిపిఐ జిల్లా కార్యదర్శి జి చంద్ర

కడప అర్బన్ కార్మిక, కర్షక కష్టజీవులకు అండగా నిలిచి, జీవితాంతం కమ్యూనిస్టు గా జీవించిన పీడిత జన పోరాటయోధుడు, అమరజీవి, కామ్రేడ్ కె. సుబ్బన్న అని సిపిఐ జిల్లా కార్యదర్శి జి చంద్ర కొనియాడారుమంగళవారం కామ్రేడ్ కె.సుబ్బన్న 16వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో సుబ్బన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు, జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం కార్మికుల, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు గా,పీడిత జన పోరాట యోధులుగా చరిత్రలో చిర స్థాయిగా నిలిచారన్నారు. ఆలంఖాన్ పల్లెలో పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా, ఎస్సీ కాలనీ నిర్మాణంలోనూ, దండు, యానాది కాలనీ స్థాపించడం లోనూ ,ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ లల్లో, మంగంపేట బైరటీస్ గనుల్లో, ఆర్టీసీలో ఏఐటీయూసీ కార్మిక సంఘం నిర్మాణం చేయడంలో, గండికోట ప్రాజెక్టు సాధనకు ఆమరణ దీక్ష చేసిన వారిలో ఒకడిగా, రామన పల్లెలో దళితులకు అండగా కూలీ రేట్లు పెంచడంలో క్రియాశీలక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. యువత పెడమార్గం పడకుండా సంక్రాంతి ఉత్సవాలు, బాల సంఘం ఏర్పాటు తదితర సామాజిక రాజకీయ చైతన్య కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సుబ్బన్నగారి ఉద్యమ స్ఫూర్తితో ఈతరం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఫాసిస్టు బిజెపి కేంద్ర ప్రభుత్వనీ, వారికి వంత పాడుతున్న వైసీపీ జగన్ ప్రభుత్వనీ అరాచక పాలన కు వ్యతిరేకంగా ప్రజా శ్రేణులను ఉద్యమాలకు సమాయత్తం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు పి. కృష్ణమూర్తి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు రాజకీయాలలో కె సుబ్బన్న గారి కుటుంబం ఆదర్శ ప్రాయమన్నారు. కే సుబ్బన్న ఒక లీడర్ గా అనేకమందికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. నేటి యువతరం నాటి త్యాగధనుల ఆశయాలను పుణికి పుచ్చుకుని ఆదర్శవంతమైన ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి సుబ్బన్న గారి సతీమణి కామ్రేడ్ శాంతమ్మ, సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ, సహాయ కార్యదర్శులు కేసీ బాదుల్ల, యు మద్దిలేటి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం వి సుబ్బారెడ్డి, ఏఐవైఎఫ్ ద్రవిడ సురేష్, ఆలంఖాన్ పల్లి సిపిఐ నాయకులు చెంచయ్య, నాగరాజు, సోమారపు సుబ్బరాయుడు, నరసింహులు, భరత్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, ఒబయ్య, మునయ్య, భాగ్యలక్ష్మి, వలరాజు, నాగిరెడ్డి, మైనుద్దీన్, పకీరప్ప,నాగరాజు, రైతు సంఘం నాయకులు జయన్న, శంకర్ రెడ్డి, బాలచంద్ర నాయుడు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు



# దుర్వాసన నుండి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాలనీవాసులకు విముక్తి కల్పించండి!

--- జీర్ జీర్ బండ వంక కాజ్ వే ను ఎత్తు పెంచి నిర్మించాలి

--- టిడిపి నేత "కదిరికోట ఆదెన్న" డిమాండ్



ఎమ్మిగనూరు , ఎమ్మిగనూరు పట్టణంలో కలుగొట్ల రోడ్డు నందుగల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాలనీ నివాసులకు జీర్ జీర్ బండ వంక నుండి వస్తున్న దుర్వాసన నుండి విముక్తి కల్పించి వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు. శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిగారి ఆదేశాల మేరకు మంగళవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాలనీ వాసులతో కలిసి "కదిరికోట ఆ దెన్న" జీర్ జీర్ బండ వంక కాజ్ వే దగ్గరకు చేరుకొని నిలిచిపోయిన వ్యర్థ పదార్థాలను, దుర్గంధాన్ని, చనిపోయిన జంతువుల దృశ్యాలను పరిశీలించారు. అక్కడి నుండే మునిసిపల్ కమిషనర్ కు చనిపోయిన జంతువులను, వ్యర్థ పదార్థాలను తొలగించాలని ఫోన్ ద్వారా కదిరికోట ఆదెన్న కోరడంతో కమిషనర్ స్పందించి వెంటనే సచివాలయం అధికారులను పంపించి తొలగించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీర్ జీర్ బండ వంక కాజ్ వే తగ్గుగా ఉండడం వల్ల పట్టణానికి ప్రధాన వంకగా ఉండడం చేత పట్టణంలోని వ్యర్థ పదార్థాలు, చనిపోయిన జంతువుల కళేబరాలు, అన్ని ఇక్కడ నిలిచిపోతుండడంతో దుర్గంధంగా మారి దుర్వాసన వంక సమీపంలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాలనీ వాసులకు సోక తుండడంతో వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వంకకు ఇరువైపులా కాలువ నిర్మాణంతో పాటు వంక కాజ్ వే ను ఎత్తులో నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో... తెలుగుదేశం పార్టీ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేనీ, దర్జీ మోషన్న, కంపాడు చిన్న రంగన్న, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాలనీ కమిటీ అధ్యక్షులు డి. సంజీవ్, కాలనీవాసులు యం. చెన్నప్ప, యం. నాగరాజు, జె. జయపాల్, పోస్ట్ మ్యాన్ డేవిడ్, యం. హేజ్కేల్, జె. మహేష్, పెయింటర్ అశోక్, యం. డేవిడ్, బి. శాంతి రాజు దళిత కాలిని నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలుపూల వర్షంతో స్వాగతం పలికిన గ్రామస్తులు



నందికొట్కూరు . .జనవరి 31 అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు గ్రామాల అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు అని నందికొట్కూర్ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయ, మీ సమస్యలు ఏవైన ఉన్నాయ, నవరత్నాల ద్వార మీ అందరి సంక్షేమమే మా ధ్యేయం అంటు ముందుకెళ్ళారుఎమ్మెల్యే. ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు.మంగళవారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని సచివాలయం పరిధిలో వ రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్థర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి మూడేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లేట్ అందించి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకూ మన ప్రభుత్వానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా గడపగడపకూ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నిరు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందాలనే ఉద్దేశంతోనే నవరత్నాలు పెట్టారని అన్నారు.ప్రజల చెంతకు నేరుగా ప్రభుత్వాన్ని తీసుకొచ్చే కార్యక్రమానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు వాలంటీర్లకు పోటీకాదని. వాలంటీర్లకు అన్ని విధాలా రక్షణగా ఉండేవారన్నది గుర్తు పెట్టుకోవాలని సూచించారు.నాయకుడు అవసరం లేని సమాజాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నిర్మించారని ప్రతి 20 ఇళ్లలో ఒకరిని తీసుకొచ్చి నాయకత్వం అప్పగించారన్నారు. మన ప్రభుత్వం ఏం చేసింది, జగనన్న ఏం చేస్తున్నాడు, మన ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడనే విషయాలను నిత్యం ప్రజలకు తెలియజేయాలని సభ్యులకు తెలిపారు ఈ కార్యక్రమంలో. వైస్ ఎంపీపీ మంజుల సింగిల్ విండో చైర్మన్లు మద్దూర్ హరిసర్వోత్తమ రెడ్డి. సగినేల ఉషనయ్య. డిప్యూటీ తాసిల్దార్ పద్మావతి మండల అభివృద్ధి అధికారి శోభారాణి మాధురి ప్రతాప్ రెడ్డి వైకాపా నాయకులు ప్రభాకర్ రెడ్డి. రవీంద్ర నాయుడు పాపన్న రామలింగ నాయుడు శేఖర్ నాయుడు సయ్యద్ భాష వెంకటస్వామి శేషన్న సీఐ సుధాకర్ రెడ్డి ఎస్ ఐ నాగార్జున వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయంలో వైసిపి సమావేశాలా : టిడిపి

చెన్నూరు.జనవరి .31. చెన్నూరుమండల పరిషత్ సభా భవనం నందుమంగ్లవారం కమాలపురంఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి. చెన్నూరు మండల తెలుగుదే శంపార్టీబిసిసంగం అధ్యక్షుడు ఆటో బాబు.ఐ.శివారెడ్డి, లు విమర్శంచారు. మంగళవారం చెన్నూరు టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం నిర్వహించే సమావేశాలు మాత్రమే నిర్వహించుకోవాల్సి ఉండగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహించడం

వారు మండిపడ్డారు. ప్రభుత్వ అధికారుల సైతం అధికార పార్టీకి కొమ్ముకాస్తూ న్నారని ప్రభుత్వ కార్యాలయంలో అనుమతులు ఎలా ఇస్తారు అని వారు ప్రశ్నించారు. పార్టీసమావేశలుబయటనిర్వహించుకోవలతప్ప ప్రభుత్వ కార్యాలయాలను వాడుకోవడం సిగ్గుచేటని వారు అన్నారు. మేము కూడా టిడిపి పార్టీ సమావేశం పెట్టుకుంటామని మాకు అనుమతి ఇవ్వాలని ఎం పి డి ఓ.సురేష్ బాబు నుకోరారు. మాకు ఉన్నపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం కార్యకర్తలు అధికంగా వస్తున్నారని చాలకుండా ఉన్నందున ఎంపీడీవో కార్యాలయం లీజుకైనా సరే రోజు బాడుగకైనా సరే అధికార పార్టీ వారు ఎలా ఉపయోగించుకున్నారో అలానే మాకు కూడా ఇవ్వాలని వారు కోరారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్ ,టౌన్ కన్వీనర్ ఆకుల చలపతి, వార్డు మెంబర్ బొమ్మన శ్రీకాంత్ ,కొక్కరాయపల్లె సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ చేయూతముఖ్యమంత్రి జగనన్నకు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారికి అభినందనలు తెలిపిన దివ్యాంగులు

ఎమ్మిగనూరు దివ్యాంగుల కోసం మోటార్స్ వెహికల్స్ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో భాగంగా (31) తేదీన ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగుల కు మొదటి విడతలో మోటార్స్ వెహికల్స్ వచ్చినటువంటి దివ్యాంగులు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారికి అభినందనలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడు అందరికీ అండగా ఉంటుందని అన్నారు. సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ లింగన్న మాట్లాడుతూ మేము ఎక్కడికి అయినా వెళ్లాలన్నా సొంతంగా



వెళ్లడానికి వీలుంటుందని తెలిపారు. దివ్యాంగులకు అండగా నిలిచిన ప్రభుత్వానికి మరింత అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు రియాజ్ అహ్మద్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు ముగతి విరుపాక్షిరెడ్డి, ఉరుకుంద రెడ్డి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## నందికొట్కూరు మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

. నందికొట్కూరు,నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జై కిసాన్ పార్కు నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ .కిషోర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ. రానున్న వేసవి కాలంలో నీటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని డిఈఈ నాయబ్ రసూల్ కి తెలియజేయడంతో... తగుచర్యలు తీసుకుంటామన్నారు. వార్డు ల సమస్యలను చైర్మన్, కమిషనర్ ల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ



సమావేశంలో వైస్ చైర్మన్ ప్రశాంతి గారు, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్ గారు, కౌన్సిలర్ లు చిన్న రాజు, రవూఫ్,లాలు ప్రసాద్, హమీద్ మియ్య, చాంద్ భాష, అల్లురి క్రిష్ణ, చెరుకు సురేష్, షేక్ నాయబ్, జె.రాధిక, యం.సమీరా భాను, యం.వాణి, వీరబొమ్మ రూపాదేవి, బోయ జయమ్మ, కరీష్మా, రేష్మ, యం.లక్ష్మిదేవి, చింతా లక్ష్మిదేవి, గుర్రాల లక్ష్మిదేవి, పి.శాంత కుమారి, కొండేజు కృష్ణవేణి, దేశెట్టి సుమలత సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టాప్ ప్రాఫిట్ సినిమాలివే.. వీరయ్య ఏ స్థానంలో ఉందంటే?


మెగాస్టార్ చిరంజీవి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' బాక్సాఫీస్ ముందు ఇంకా తన జోరును కొనసాగిస్తోంది. విడుదలై 17 రోజులు అవుతున్నా కలెక్షన్స్ ఏమాత్రం తగ్గట్లేదు. దాదాపు రూ.88కోట్ల బడ్జెట్తో రూపొందిన ఈ సినిమా 17 రోజుల్లో వరల్డ్ వైడ్గా రూ.127 కోట్ల షేర్ కలెక్షన్స్ అందుకోగా.. రూ. 217.70 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయట. ఈ చిత్రం దాదాపు రూ.45.29కోట్ల వరకు ప్రాఫిట్ అందుకున్నట్లు తెలిసింది.తెలుగు చిత్రసీమ స్థాయిని.. భారతీయ సినిమాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన సినిమా బాహుబలి సిరీస్. ప్రభాస్ రానా అనుష్క తమన్నా ప్రధాన పాత్రల్లో రాజమౌళి తెరకెక్కించిన ఈ దృశ్య కావ్యాలు.. ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్లు అందుకున్నాయి. రెండో భాగం రూ.352కోట్లతో రూపొందగా.. రూ.508కోట్ల లాభం పొందినట్లు సమాచారం. ఇక తొలి భాగం రూ.118కోట్లతో తెరకెక్కగా రూ.186కోట్లు లాభాల్ని అందుకుంది.రామ్చరణ్-తారక్ కాంబినేషన్లో



తెరకెక్కిన విజువల్ వండర్ ఆర్ఆర్ఆర్. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.1000 కోట్లకు పైగా వసూళ్లను అందుకుని బిగ్గెస్ట్ హిట్గా రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇది కూడా నిర్మాతలకు అదిరిపోయే లాభాల్ని తెచ్చిపెట్టింది. ఇక అల్లుఅర్జున్-మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబోలో రూపొందిన సూపర్ హిట్ సినిమా అలవైకుంఠపురంలో.ఈ చిత్రం కూడా రూ.84.34కోట్లతో రూపొంది దాదాపు రూ.75.88కోట్ల ప్రాఫిట్ను మేకర్స్కు తెచ్చిపెట్టిందట. ఇందులో హీరోయిన్గా పూజాహెగ్డే నటించి. ఇక ఈ చిత్ర పాటలకు కూడా సెన్సేషనల్ హిట్ అయ్యాయి.కన్నడ దివంగత నటుడు పునీత్ రాజ్కుమార్ నటించిన గంధర్వ గుడి రూ.15కోట్లతో రూపొందింది రూ.55.43కోట్ల లాభాల్ని అందుకుంది.విక్టరీ వెంకటేశ్-మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన ఫన్ ఎంటర్టైనర్ ఎఫ్ 2 ప్రేక్షకుల్ని తెగ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాన్ని దాదాపు రూ.34.5కోట్ల బడ్జెట్తో రూపొందించారు. ఇక ఈ సినిమాకు దాదాపు రూ.50కోట్ల లాభం వచ్చిందట. రామ్చరణ్ కెరీర్నే మలుపు తిప్పిన సినిమా రంగస్థలం. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రూ. 80కోట్లతో తెరకెక్కి.. రూ.47.52 కోట్ల లాభాల్ని నిర్మాతలకు తెచ్చిపెట్టింది. ఇందులో సమంత హీరోయిన్.ఇక యంగ్ హీరో నిఖిల్ నటించిన సినిమా కార్తికేయ 2 పాన్ ఇండియా లెవల్లో విడుదలై మంచి టాక్ను అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్. ఈ సినిమా అయితే అతి తక్కువ బడ్జెట్ రూ.12.8కోట్లతో రూపొంది రూ. 45.60కోట్ల ప్రాఫిట్ను సాధించిందని సమాచారం.

# 'పుష్ప 2'పై భారీ అంచనాలు

## కథను ఇంట్రెస్టింగ్‌గా మలచే పనిలో సుక్కు



పుష్ప ఘన విజయం తరవాత ఇప్పుడు 'పుష్ప 2'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా పై వున్న క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సుకుమార్ ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకొస్తున్నారు. పార్ట్ 1 లో డైలీ కూలీ తన యాటిట్యూడ్ తో తెగింపుతో సిండికేట్ స్మగ్లర్ గా ఎదిగిన క్రమాన్ని చూపించగా.. 'పుష్ప 2'లో మాత్రం ఆ సిండికేట్ ని ఏలే వ్యక్తి వరల్డ్ వైడ్ గా మోస్ట్ వాంటెడ్ రెడ్ సాండల్ సామ్రాజ్యానికి డాన్ గా అవతరించిన క్రమాన్ని దేశ విదేశాల్లో నెట్ వర్క్ ని క్రియేట్ చేసుకున్న క్రమాన్ని చూపించబోతున్నారట. ఇదిలా వుంటే ఇటీవల అదిగో ఇదిగో అంటూ సాగదీస్తున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఇటీవల వైజాగ్ లో మొదలైంది. అక్కడ భారీ స్థాయిలో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సాంగ్ తెరకెక్కించారట. సినిమాకు ఇది ప్రత్యేక హైలైట్ గా నిలుస్తుందని ఇన్ సైడ్ టాక్. ఇదిలా వుంటే ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీ గురించి తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త హల్ చల్ చేస్తోంది. ఫస్ట్ పార్ట్ ట్రెమండస్ హిట్ గా నిలవడంతో సుకుమార్ పార్ట్ 2 ని ప్రత్యేక హంగులతో ట్విస్ట్ లతో తెరపైకి తీసుకొస్తున్నారట. ఇందులో భాగంగానే ఈ మూవీలోని ఇంటర్వెల్ బ్యాంగ్ అభిమానులతో పాటు ప్రేక్షకులని సర్ ప్రైజ్ చేస్తుందని ఓ వార్త నెట్టింట వైరల్ గా మారింది. విషయం ఏంటంటే సినిమాలో బన్నీ రెడ్ సాండల్ స్లగ్లర్ గా కనిపించనున్న విషయం తెలిసిందే. అయితే కూలి కాస్త సిండికేట్ పగ్గాలని దక్కించుకునే వ్యక్తిగా పార్ట్ 1 లో చూపించిన సుకుమార్ పార్ట్ 2లో మాత్రం బన్నీని రెడ్ సాండల్ స్మగ్లింగ్ ని దేశ విదేశాల్లో విస్తరించే డాన్ గా చూపించబోతున్నాడట. ఇంటర్వెల్ బ్యాంగ్ లో అన్ని ఈ లుక్ లో కనిపించి కేకల్ పెట్టించనున్నాడని ఈ సీన్ సినిమాకు ప్రధాన హైలైట్ గా నిలవనుందని ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా సినిమాలో పార్ట్ 1 కు మించిన స్థాయిలో కొత్త పాత్రలు వుంటాయని ఇవి సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని తెలుస్తోంది. ఈ మూవీ విషయంలో సుకుమార్ భారీ ప్లాన్ తో ముందుకు వెళుతున్నాడని సినిమాని ఎవరూ ఊహించని స్టాండర్డ్స్ లో తెరపైకి తీసుకురాబోతున్నాడని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. కీలక పాత్రల్లో ఫహద్ ఫాజిల్ అనసూయ సునీల్ తదితరులు నటిస్తున్నారు. భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీని 2024 జనవరికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.

# త్వరలో ఖుషీ రెగ్యులర్ షూటింగ్

టాలీవుడ్‌లో రాబోతున్న క్రేజీ ప్రాజెక్టుల్లో ఒకటి ఖుషి . సమంత , విజయ్ దేవరకొండ కాంబోలో లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. నిన్ను కోరి, మజిలీ ఫేం శివనిర్వాణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కొన్ని రోజులుగా షూటింగ్‌కు సంబంధించిన కొత్త అప్‌డేట్ లేకపోవడంతో కొంత నిరాశలో మునిగిపోయారు మూవీ లవర్స్. అయితే తాజాగా ఖుషి అప్‌డేట్ అందించి అందరిలో జోష్ నింపుతున్నాడు శివనిర్వాణ. త్వరలోనే ఖుషి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ప్రతీ ఒక్కటి అందంగా ఉండబోతుంది.. అని శివనిర్వాణ నెక్ట్స్ షెడ్యూల్ అప్‌డేట్ ఇస్తూ ట్వీట్ చేశాడు. ఖుషి మూవీలో కన్నడ యాక్టర్ జయరాం, సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. విజయ్ దేవరకొండ, సమంత మొదటిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరుస్తుండటంతో సినిమాపై అంచనాలు



భారీగానే ఉన్నాయి. పాన్ ఇండియా స్టోరీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్నాడు. త్వరలోనే మరిన్ని వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. విజయ్ దేవరకొండ ఇటీవలే జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రాజెక్ట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు సమంత బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది. దీంతోపాటు సామ్ టైటిల్ రోల్‌లో నటించిన శాకుంతలం ఫిబ్రవరి 17న థియేటర్లలో సందడి చేయనుంది.

# అందంతో మతిపోగొడుతున్న మహిళా క్రికెటర్



ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ ఆల్ రౌండర్ ఎల్లీస్ పెర్రీ తన అందచందాలతో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. సిడ్నీ వేదికగా ఆదివారం జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డ్స్ లో పెర్రీ తళుక్కున మెరిసింది.ఈ కార్యక్రమానికి ఆసీస్ మెన్స్ క్రికెటర్లతో పాటు మహిళా క్రికెటర్లు హాజరయ్యారు. అయితే అందరి దృష్టి ఎల్లీస్ పెర్రీపైనే నెలకొంది. అందుకు కారణం ఆమె వేసుకొచ్చిన దుస్తులు.రెడ్ కలర్ డ్రెస్‌లో బ్లూ కార్పెట్‌పై క్లీవేజ్ షో చేస్తూ దగదగ మెరిసిపోయిన ఎల్లీస్ పెర్రీ అవార్డు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రౌండ్‌లో తన ఆటతో అభిమానులను మంత్రముగ్ధులను చేసిన ఎలీస్ పెర్రీ.. తాజాగా అవార్డు కార్యక్రమంలో తన అందచందాలతో అలరించింది.

ప్రస్తుతం ఆమెకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.32 ఏండ్ల ఈ ఆసీస్ ఆల్ రౌండర్.. 2007 నుంచి కంగారు జట్టులో కీలక సభ్యురాలిగా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా తరఫున 10 టెస్టులు, 128 వన్డేలు, 131 టీ20 మ్యాచ్ లు ఆడింది. టెస్టులలో 752 పరుగులు చేసింది. ఇందులో రెండు సెంచరీలు కూడా ఉండటం విశేషం. బౌలర్ గా 37 వికెట్లు పడగొట్టింది. వన్డేలలో పెర్రీ.. 3,369 పరుగులు చేసి 161 వికెట్లు పడగొట్టడం విశేషం. ఇక టీ20లలో 1,418 రన్స్ చేసి 117 వికెట్లు సాధించింది.ఇక అవార్డుల విషయానికి వస్తే..?స్టీవ్ స్మిత్ ఉత్తమ ఆస్ట్రేలియా క్రికెటర్(అలెన్ బోర్డర్ మెడల్) అవార్డు సొంతం చేసుకోగా.. ఉత్తమ ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్‌గా బెత్‌మూనీ(బెలిండా క్లార్క్) అవార్డు గెలుచుకుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**